
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 71 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం | 02.07.2025



## ‘విప్రచిత్తా’ క్రమంలో భద్రకాళి

చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీభద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు మంగళవారం నాటికి ఆరో రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం పూర్తి చేసిన అనంతరనం అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి ‘విప్రచిత్తా’ నిత్యా గాను, షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని ‘మహావజ్రేశ్వరి’ గాను అలంకరించారు. అనంతరం అమ్మవారికి ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో పూజారాధనలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో శేషు భారతి, ఆలయ సిబ్బంది, ధర్మకర్తలు తగిన ఏర్పాట్లు చేశారు.

- మన చౌరాస్తా, వరంగల్



## సమాజ హితం కోరే వారు డాక్టర్లు

2

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## జర్నలిస్టు రాంప్రసాద్‌కు తుది వీడ్కోలు

3

- నివాళులర్పించిన గ్రేటర్ ప్రెస్‌క్లబ్



## మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

3

- సీపీఎం రాష్ట్ర నేత అబ్బాస్ డిమాండ్



# వైద్య వృత్తి వ్యాపారం కాదు..
# ఓ సామాజిక బాధ్యత

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళ వారం డాక్టర్స్ డే సంద ర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమాన్ని నిర్వహించగా డాక్టర్ సృజన కార్యాక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి ఎంతో ప్రాధాన్యతమైనదని డాక్టర్లు ఎప్పుడు ప్రజలకు సేవ చేసే విషయంలో ముందు ఉంటారని అన్నారు. సమాజంలో వైద్యవృత్తికి ఉన్న గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత వైద్యులందరిపై ఉందని వైద్య వృత్తిని వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలని అన్నారు. అనంతరం వైద్యులందరూ కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సిద్ధి సుదర్శ న్ రెడ్డి, ప్రసన్న, కృష్ణ, రాములు, అరుణ, కుమారి, దీప్తి, ఝాన్సీ రెడ్డి, రమ్య, మాధురి, మమత, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎమ్ లు, ఫార్మసిస్ట్ లక్ష్మి, అనిత, బొడ్డు శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






# డాక్టర్లు సమాజ హితులు

- **వారిని గౌరవించడం మన బాధ్యత**
- **జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా**

**జనగామ, మన చౌరాస్తా :** సమాజ హితం కోరే వైద్యులను గౌరవించడం ధర్మమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనగామ బ్రాంచ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాలాజీ అధ్యక్షతన నిర్వహించిన రక్తదాన శిబిరంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రక్త దాన శిబిరం ఏర్పాటు చేసిన ఐఎంఏ, కెమిస్టులను అభినందించారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడం లో ఐఎంఏ సహకరించాలని కోరారు. రక్త దాతలకు కలెక్టర్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. తొలుత స్వాగతం తెలిపిన సీనియర్ డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి డాక్టర్ బిసి రాయ్ గురించి ప్రస్తావిస్తూ డాక్టర్స్ డే విశిష్టతను గురించి వివరించారు. జిల్లా వైద్యాధికారి డా.మల్లికార్జున్ రావు మాట్లాడుతూ ఐఎంఏ వైద్యుల సహనశీలత సౌజన్య గుణాలను అభినందించారు. ప్రభుత్వ కార్యక్రమాలను సఫలం చేయడంలో వైద్యులు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా శిబిరంలో 56 మంది రక్తదానం చేసినట్లు రక్త నిధి వైద్యాధికారి డా పి.కరుణాకర్ రాజు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల చీఫ్ పాథాలజిస్ట్ డా.అన్వర్, డా. ఏ.శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ కన్న పరశురాములు, డా.కల్నల్ మాచర్ల బిక్షపతి, కృష్ణ జీవన్ బజాజ్, కెమిస్ట్ అసోసియేషన్ నాయకుడు దేవరాజ్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డా.సీహెచ్.రాజమౌళి, కెమిస్ట్స్ కార్యదర్శి కృష్ణ, దొర్నాల వెంకటేశ్వర్లు, డా.కనకరాజు, డా.వెంకటాచలం, డా.ప్రదీప్, డా.సృజన్, డా.స్వప్నా రాథోడ్, డా.రజినీ, డా.మౌనిక, డా.అనూష, డా.ప్రీతీ దయాళ్, డా.స్వప్న, కెమిస్టు అండ్ డ్రగిస్టు అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు బడుగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఐఎంఏ కార్యదర్శి డా. ఏ. శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు.








## ప్రాణాన్ని రక్షించే
# దేవుళ్లు డాక్టర్లు

- **చేర్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను**
- **చేర్యాల డాక్టర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**చేర్యాల, మన చౌరాస్తా :** తన ప్రాణాలను రక్షించే దేవుళ్ళు డాక్టర్లు మాత్రమేనని చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. శీను అన్నారు. చేర్యాల పట్టణంలో సీడీఏ (చేర్యాల డాక్టర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని మంగళవారం యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో అక్షర ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు చేర్యాల గాంధీ సెంటర్ నుండి విద్యార్థులు, పట్టణ ప్రజలు, నాయకులతో డాక్టర్లు హనుమాన్ టెంపుల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడి డాక్టర్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా చేర్యాల సిఐ ఎల్. శ్రీను హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు డ్రగ్స్ కు బానిసై తమ విలువైన జీవితాలలో ఆగం చేసుకోవద్దని సూచించారు. ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్త పడుతూ ఎప్పటి కప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచనలు చేస్తూ డాక్టర్లు తన వ్యాపారం నడవడం ముఖ్యం కాదని ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయ మని అన్నారు. ఆగిపోయే ఊపిరిని నిలిపే ప్రత్యక్ష దైవం,ఆపద సమయంలో కూడా నిస్వార్ధంగా సేవలు అందిస్తూ తమ ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి ఇతరుల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తూ సమాజ శ్రేయస్సు కోసమే బతుకే డాక్టర్ లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై పీ.నీ రేష్,చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య, ప్రొహిబిషనరీ ఎస్ఐ సమత, యశోద హాస్పిటల్ కోర్డియాలజిస్టు డాక్టర్ శ్రీకాంత్, చేర్యాల డివిజన్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు ఏడెల్లి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి తుంగ రఘునందన్ రాణా, బాలకిషన్, సతీష్, సిద్దిపేట ఆర్థోపెటిక్ డాక్టర్ మేక శ్రీకాంత్, స్థానిక నాయకులు, పుర్మ ఆగంరెడ్డి, దాసరి కళావతి, అంకుగారి శ్రీధర్ రెడ్డి, అందె బీరయ్య, మేడిశెట్టి శ్రీధర్, అందె అశోక్, మేక మల్లేశం, పుర్మ వెంకట్ రెడ్డి, ముస్త్యాల నాగేశ్వర్ రావు, తడక లింగమూర్తి, పాల లక్ష్మీనారాయణ, దాసరి శ్రీకాంత్, బుట్టి సత్యనారాయణ, ఎండి జహురుద్దీన్, తాటికొండ సదానందం, చందా శ్రీకాంత్, ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు తౌట రామాంజనేయులు, మల్లారెడ్డి, దేవేందర్ రెడ్డి, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లాలో పక్కాగా పారిశుద్ధ్య నిర్వహణ

**భూగర్భ జలాల పెంపునకు చర్యలు**

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ, మన చౌరాస్తా : జిల్లాలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నస్ కార్యక్రమం కింద.. మంగళవారం తమిళనాడు నుంచి సర్పంచ్, బ్లాక్ ప్రసిడెంట్, అధికారులు జిల్లాకి క్షేత్రస్థాయి పరిశీలనకు రాగా.. వారిని లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి డీపీవో స్వరూప తీసుకెళ్లి... తడిపొడి చెత్త, పారిశుద్ధ్య నిర్వహణ, నర్సరీలో మొక్కల పెంపకం జిల్లాలో చే



పడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం జడ్పీ కార్యాలయనికి వచ్చిన తమిళనాడు బృందంతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ, తడిపొడి చెత్త నిర్వహణ ద్వారా వస్తున్న ఆదాయం, నర్సరీలో మొక్కల పెంపకం విధానం, భూగర్భ జలాల పెంచేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం, తద్వారా పెరిగిన ఆయకట్టు, పంటల సాగు, పక్కాగా శానిటేషన్ నిర్వహణ వల్ల సీజనల్ వ్యాధులను అరికడుతున్న తీరును సర్పంచ్ బృందానికి కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ మాధురి షా, డీపీవో స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

- **పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి**
- **సీపీఎం రాష్ట్ర నేత అబ్బాస్**

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి, పాలకులు పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదరశి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ కోరారు. సీపీఎం జనగామ పట్టణ కమిటీ సమావేశం అజారుద్దీన్ అధ్యక్షతన గిర్నిగడ్డ ఏరియాలో జరిగింది. ఈ సమావేశానికి అబ్బాస్‌తో పాటు పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో పట్టణాల్లో ప్రజా సమస్యలు పేరుకుపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం లేకపోవడంతోమున్సిపల్ కార్యాల చుట్టూ



ప్రజలు తిరుగుతున్నారని అన్నారు. స్పెషల్ అధికారులు సరిగ్గా పనిచేయకపోవడంతో పట్టణాలలో సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజా సమస్యలు గాలికి వదిలేయడం సరికాదన్నారు. పట్టణాలలో పారిశుద్ధ్య సమస్యలు, డ్రైనేజీ, వీధిలైట్లు, కోతులు, కుక్కలు, పందులు, దోమలు, దుమ్ము, ధూళి, వీధి దీపాలు వివిధ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. ముఖ్యంగా ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు అన్ని రకాల కొత్త పెన్షన్లు రాకవడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి పట్టణ ప్రగతికి తోడ్పడాలని అన్నారు. జనగామ పట్టణంలో కూడా పేరుకపోయిన ప్రజాసమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, నాయకులు బూడిద గోపి, బాల్నే వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం, పల్లెర్ల లలిత, పాముకుంట్ల చందు, బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక శాఖ సలహాదారులుగా నియామకం

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సలహా సభ్యులుగా ఉస్మానియా ఉద్యమ కెరటం, గాయకులు దరువు అంజన్న, జనగామ జిల్లా కళాకారులు ఒగ్గు రవిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించడంపై జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక హర్షం వ్యక్తం చేసింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో గాయకుడిగా అనేక వేదికలపై పాటలు పాడి ప్రజల్ని ఉద్యమం వైపు మల్లించిన గొప్ప కళాకారుడు దరువు అంజన్న అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవలను గుర్తించి సాంస్కృతిక శాఖలో సలహాదారులుగా నియమించడం అంజన్నను సముచితంగా గౌరవించడమే అని అన్నారు. అలాగే జనగామ ప్రాంతానికి చెందిన ఒగ్గు రవి సలహాదారుగా నియమించడంపై కూడా హర్షం వ్యక్తం చేశారు. ఇరువురికి హర్షం వ్యక్తం చేసిన వారిలో జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, జెఎస్‌కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయికిరణ్, గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,తెలంగాణ కళాకారుల వేదిక గొలుసుల ఎల్లయ్య, కడారి శ్రీను, అంబాల శ్రీనివాస్ గౌడ్, కవయిత్రులు కొక్కొండ జగదీశ్వరి, బుదారపు లావణ్య, కొట్టె శ్రీలత, మచ్చ రేష్మ, దిగోజు శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.





# మచ్చలేని ఉద్యోగి ముత్తయ్య

**జనగామ, మన చౌరాస్తా :** ప్రభుత్వ ఉద్యోగంలో పని చేసి మచ్చ లేని ఉద్యోగిగా పదవీ విరమణ చేయడం విశేషమని అలాంటి కోవకు చెందిన వారు జనగామ ఆర్టీసీ డిపో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ త్రి ముస్త్యాల ముత్తయ్య అని పలువురు వక్తలు కొనియాడారు. జూన్ 30 న పదవీ విరమణ చేసిన ముస్త్యాల ముత్తయ్య మరో నలుగురు ఉద్యోగుల అభినందన సభ డిపో ఆవరణలో మేనేజర్ స్వాతి అధ్యక్షతన జరుగగా మరుసటి మంగళవారం ముత్తయ్య జన్మస్థలం కోలుకొండలో గ్రామ ప్రముఖులు డా.పాము నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముత్తయ్యను సన్మానించారు. కోలుకొండ గ్రామానికి చెందిన గీతా కార్మికుడు ముస్త్యాల మల్లమ్మ, సోమయ్య దంపతులకు జన్మించిన ముత్తయ్య కోలుకొండ జనగామలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. 1987 లో జనగామ డిపోలో కండక్టర్‌గా ఉద్యోగ ప్రస్థానం మొదలై ఇదే డిపోలో టీ ఐత్రిగా పదవీ విరమణ చేశారు. డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతూ ముత్తయ్యతో పాటు పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కండక్టర్ రామేశ్వర చారి, ఏడీసీ టి.బి.ఎస్ రెడ్డి, ఎం.సి మురళీకృష్ణ, డ్రైవర్ టి.వి.ఎన్. రెడ్డి ప్రతిభా పాటవాలను అభినందిస్తు ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రవాణా శాఖ అధికారి జి.శ్రీనివాసు ఉద్యోగులను శాలువాలతో సత్కరించి అభినందించారు.

# వీడియో జర్నలిస్ట్ రాంప్రసాద్‌కు జర్నలిస్టుల సంతాపం

**హనుమకొండ, మన చౌరాస్తా :** గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ వీడియో జర్నలిస్టు హరిణి రాంప్రసాద్ మృతదేహానికి మంగళవారం ఎంజీఎం ఆస్పత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు తరలించారు. క్లబ్‌లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య తదితరులు రాంప్రసాద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా



ఉంటామని కుటుంబసభ్యులను ఓదార్చారు. రాంప్రసాద్ కు నివాళులు అర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు, టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, సీనియర్ జర్నలిస్టులు సీహెచ్ సుధాకర్, మెండు రవీందర్, వేముల రాజేశ్వర్ రావు, పొగాకుల అశోక్, బూరం ప్రశాంత్, దొంతు నవీన్, తిరుపతి, రాజు, వేణు, కిషోర్, వీడియో జర్నలిస్టులు తిరుమల్, రామ్ చందర్, సుధీర్, రామరాజు, ప్రదీప్, వాజీద్, రాజు, వంశీ, సుధాకర్, రాజ్ కుమార్, క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షుడు బొడిగె శ్రీను, ఈసీ మెంబర్లు ఎండీ నయీంపాషా, అంజనేయులు, దిలీప్ తదితరులు రాంప్రసాద్ ఉన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** లయన్స్ నూతన సంవత్సర ప్రారంభం , డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో స్థానిక శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పూర్వ జోన్ చైర్మన్ లయన్ డాక్టర్ జైన రమేష్ విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు, పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు డాక్టర్ మాచర్ల భిక్షపతి, చార్టెడ్ అకౌంటెంట్ లయన్ బుస్సా సిద్దేశ్వర్ ను డాక్టర్స్ డే చార్టెడ్ అకౌంటెన్స్ డే సందర్భంగా సన్మానించారు.





# పర్యావరణ పరిరక్షణ అవగాహన పరీక్షలు

**జనగామ, మన చౌరాస్తా:** జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హిందూ సంస్థల ప్రతినిధుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ప్రముఖ ఆధ్యాత్మిక వక్త, గో సేవ విభాగం తెలంగాణ ప్రాంత ప్రశిక్షణ ప్రముఖ్ డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ తరాలైన యువ విద్యార్థిని విద్యార్థులకు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, పశు సంరక్షణ, పోషణలపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛమైన వాతావరణం, నాణ్యమైన జీవన ప్రమాణాలతో భవిష్యత్తు వైపు అడుగులు వేసేందుకు మార్గనిర్దేశన చేసేందుకు వచ్చే సెప్టెంబర్ నెలలో పర్యావరణ పరిరక్షణ అవగాహన పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలలో విద్యార్థులందరూ పాల్గొనాలని, పాఠశాలలు, కళాశాలల వారీగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతలు ఆపై నగర స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు విశేష గుర్తింపు, బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ, సహా కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, గో సేవ జనగామ దమ్మన్నగారి మాధవరెడ్డి, ముక్క స్వామి, చిక్కుడు నగేష్, సత్యం, అంచూరి రమేష్, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, భజరంగ్ దల్ నగర కన్వీనర్ యామంకి రాఖేష్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రైలర్స్‌తో దూసుకుపోతున్న తమ్ముడు

టాలీవుడ్‌స్టార్ హీరో నితిన్ 'తమ్ముడు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. చివరిగా రాబిన్ హుడ్‌తో ప్రేక్షకులని పలకరించగా, ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దీంతో ఇప్పుడు దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా తమ్ముడు సినిమా చేశారు. ఇది జూలై 4న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇంటర్వ్యూలు, ప్రీ రిలీజ్ ఈవెంట్స్ ఇలా సినిమాపై ఆసక్తిని కలిగించే ప్రయత్న చేశారు. మరో రెండు రోజులలో తమ్ముడు చిత్రం విడుదల కానుండగా, చిత్ర బృందం రిలీజ్ ట్రైలర్ కొద్ది సేపటి క్రితం విడుదల చేసింది. నేను పుట్టినప్పుడే మా అమ్మ చనిపోయింది.. అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది.నాకు అమ్మ అయిన నాన్న అయిన అన్నీ మా అక్కే అనే డైలాగ్ ఈ మూవీ సిస్టర్ సెంటిమెంట్ తో రూపొందుతుంది అని తెలియజేస్తుంది. ట్రైలర్ ఎమోషన్స్, యాక్షన్ తో నిండిపోయింది. మూవీపై భారీ అంచనాలే పెంచింది. ఈ చిత్రం నితిన్‌కి తప్పక మంచి హిట్ ఇస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇందులో సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ, స్వాశిక కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్రంలో నితిన్ కి అక్కగా ఒకప్పటి హీరోయిన్ లయ నటిస్తుండగా, ఈ చిత్రంతోనే రీ ఎంట్రీ ఇస్తుంది. మూవీకి సంబంధించిన విడుదలైన టీజర్, పాటలు, ట్రైలర్ లకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు ఈ ట్రైలర్ కూడా ఆకట్టుకుంది. అయితే పవన్‌కు వీరాభిమాని అయిన నితిన్ ఇదే టైటిల్‌తో సినిమా చేశారు. సినిమా టైటిల్ ఒక్కటే అయినప్పటికీ స్టోరీలు మాత్రమ వేర్వేరుగా ఉండనున్నాయి. అయితే ఈ సినిమా టైటిల్ వాడడం పట్ల తాను సంతోషంగా లేనని నితిన్ రీసెంట్‌గా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ కథకు ఆ టైటిల్ మాత్రమే న్యాయం చేస్తుందని ప్రొడ్యూసర్ దిల్ రాజు, డైరెక్టర్ వేణు శ్రీరామ్ భావించి పట్టుబట్టి మరీ తనను ఒప్పించినట్టు నితిన్ చెప్పుకొచ్చారు.









# ఇండియన్ సినిమాను మరింత ఉన్నతంగా..

## ప్రత్యేకంగా సిద్ధం అవుతున్న వార్-2

ఇండియన్ సినిమాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యష్ రాజ్ ఫిలిమ్స్, బాలీవుడ్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ సిద్ధమవుతున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ , గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ల కలయికలో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్ 2' ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇప్పుడు తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. వార్ 2లో యాక్షన్ ఒక్కటే కాదు? ఎనర్జీ పరంగా దుమ్ములేపే డాన్స్ నెంబరు కూడా ఉండబోతోంది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీల్రో అత్యుత్తమ డ్యాన్సర్లు అని పేరొందిన ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఇద్దరు కలిసి ఒకే స్క్రీన్‌పై స్టెప్పులేస్తే, అది రొటీన్ సాంగ్ మాదిరిగా కాకుండా డైనమిక్ మ్యూజికల్ ట్రీట్‌గా ఉంటుందని అంటున్నారు. ఇటీవల యష్ రాజ్ స్టూడియోస్‌లో ఈ సాంగ్ కోసం ఇద్దరు హీరోలు రిహార్సల్స్ చేయగా,ఈ రోజు నుంచే షూటింగ్ ప్రారంభమైంది. ఈ డాన్స్ నంబర్‌కి టాప్ కొరియోగ్రాఫర్ నేతృత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ పలు రోజులు కొనసాగనుండగా, ఇందులో హైవోల్టేజ్ ఎనర్జీ, ఇంటెన్స్ స్టెప్స్ ఉండనున్నాయన్న టాక్ ఫిలింనగరంలో హీట్ పెంచుతోంది. వార్ 2ను కేవలం యాక్షన్ థ్రిల్లర్‌గా కాకుండా, అన్ని విభాగాల్లోనూ స్టాండర్డ్స్ ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్టీఆర్ ? హృతిక్ మధ్య సంట్స్ అన్నీ ఏకంగా హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కుతుండగా, ఇప్పుడు డ్యాన్స్ ఎలిమెంట్ ఈ సినిమాను మరో లెవెల్‌కి తీసుకెళ్లనుంది. ఇద్దరికి సింగిల్ టేక్ డ్యాన్సర్లు అనే పేరుంది. ఎన్టీఆర్ తన బ్లాస్టింగ్ డ్యాన్స్ మూవ్‌లతో తెలుగులో తిరుగులేని డ్యాన్సర్‌గా గుర్తింపు పొందగా, హృతిక్ రోషన్ బాలీవుడ్‌లో తన స్టైలిష్ స్టెప్స్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. అలాంటి స్టార్లను ఒకే పాటలో చూడడం అంటే, అభిమానులకే కాదు , ప్రేక్షకులందరికీ అది జీవితాంతం మరిచిపోలేని విజువల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. డ్యాన్స్ సీక్వెన్స్‌తో పాటు పవర్‌ప్యాక్డ్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్న ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ 'దేవర', హృతిక్ 'ఫైటర్' తర్వాత వీరిద్దరు కలిసి వార్ 2 చిత్రం చేస్తున్నారు. ఆగస్ట్‌లో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.